ప్రజల ఆశీర్వాదంతోనే బీజేపీ విజయం

మాట్లాడుతున్న బీజేపీ గుమ్మడిదల మండల అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి

గుమ్మడిదల, జూన్ 6 : మెదక్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు ప్రజల ఆశీర్వాదంతోనే విజయం సాధించారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పలుగు గోవర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రఘునందన్‌రావును గెలుపునకు సహకరించిన ప్రజలు, పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఐలయ్య, భాస్కర్‌గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, రాఘవరెడ్డి, లక్ష్మీనారాయణ, జిల్లా ఓబీసీ కార్యదర్శి ఉదయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

వైభవంగా రుద్రహోమం

గుమ్మడిదల, జూన్ 6 : మండల పరిధిలోని వీరన్నగూడెంలోని బొంతపల్లి వీరభద్రస్వామి ఆలయ ప్రాంగణంలో అమావాస్యను పురస్కరించుకుని గురువారం రుద్ర హోమాన్ని నిర్వహించారు. ఆలయ జూనియర్ అసిస్టెంట్ సోమయ్య ఆధ్వర్యంలో వేదపండితులు లక్ష్మీనర్సింహాచార్యులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

సమృద్ధిగా వర్షాలు పడితేనే సాగు చేయాలి

మనూరు, జూన్ 6 : వర్షాలు సమృద్ధిగా పడిన తర్వాతే రైతులు సాగు ప్రారంభించాలని ఏడీఏ నూతన్ కుమార్ అన్నారు. గురువారం మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి మండల పరిధిలోని మాయికోడ్‌లో పత్తి పంట సాగు చేస్తున్న రైతులతో మాట్లాడారు. రైతులు తొందర పడి పంటలు సాగు చేస్తే విత్తనాలు దెబ్బ తింటాయని అన్నారు. అంతకు ముందు మనూరు, మాయికోడ్, బాదల్‌గావ్ గ్రామాల్లో ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు.

కల్హేర్ ఏవోగా శ్రీకాంత్

కల్హేర్, జూన్ 6: కల్హేర్ మండల వ్యవసాయ అధికారిగా శ్రీకాంత్‌ను నియమిస్తూ జిల్లా వ్యవసాయ శాఖ జేడీ నర్సింహారావు ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో కల్హేర్ ఇన్‌చార్జి ఏవోగా శంశాక్ 2018 నుంచి వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహించారు. రైతు శిక్షణ కేంద్రం సంగారెడ్డిలో వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహించిన శ్రీకాంత్‌ను కల్హేర్ ఏవోగా నియమించడంతో గురువారం ఆయన బాధ్యతలు చేపట్టారు.

- విత్తనాల కొనుగోళ్లలో జాగ్రత్త తప్పనిసరి
- పంట చేతికొచ్చే వరకు బిల్లులు భద్రం
- అపరిచితుల వద్ద కొంటే అంతే..
- భూసార పరీక్షల ఆధారంగానే సాగు చేయాలి
- పాడిదుక్కిలో దుక్కితే చిత్తయి పోయే ప్రమాదం
- ఎర్రనేలలో 50, నల్లనేలలో 60శాతం తేమ తప్పనిసరి

ఇలా సాగుదాం

విత్తన కొనుగోలులో తస్మాత్ జాగత్ర

విత్తనాలు కొనుగోలు చేసే రైతులు తగిన జాగత్రలు తీసుకోవాలి. అధీకృత డీలర్ షాపులో మాత్రమే కొనుగోలు చేయాలి. విత్తనాలు కొనుగోలు చేసిన తర్వాత రసీదు తప్పనిసరిగా తీసుకోవాలి. బిల్లులో విత్తనం ల్యాబ్ నంబర్, ముగింపు కాలపరిమితి వివరాలు చూసుకోవాలి. బిల్లుపై రైతు సంతకంతో పాటు అధీకృత డీలర్ సంతకం ఉండాలి. పంటకాలం ముగిసేవరకు విత్తన ప్యాకెట్, రసీదు భద్రంగా దాచిపెట్టుకోవాలి. దళారుల మాటలు నమ్మి మోసపోవద్దు. ఏయే రకం విత్తనాలు కొనుగోలు చేయాలో స్థానిక ఏఈవోతో, ఏవో సలహాలు తీసుకోవాలి.

ప్రణాళికతో ముందుకు సాగాలి

మొదటి నుంచి విత్తన, పంట ప్రణాళికను సిద్ధం చేసుకుని సాగు పనులు చేపడితే అన్నదాతలు ఆశించిన మేర దిగుబడులు పొందవచ్చు. పొడిదుక్కిలో విత్తనాలు విత్తుకుని ఆగం కావద్దనే ఉద్దేశంతోనే అధికారులు విత్తన విక్రయాలకు స్టాప్ సేల్ ప్రకటించారు. గ్రామగ్రామాన వ్యవసాయశాఖ అధికారులు ఉన్నారు. అవసరమైన విత్తనాలను ప్రభుత్వం సొసైటీ ద్వారా పంపిణీ చేయనున్నది. సాగుకు అవసరమైన వాణిజ్య పంటల విత్తనాలను అధికారులు అందుబాటులో ఉంచుతున్నారు. సమృద్ధిగా వర్షాలు పడి అవసరమైన మేర తేమ శాతం నమోదయ్యాక విత్తనాలు విత్తుకుంటే పైరు ఏపుగా పెరిగే అవకాశం ఉంటుంది.

అధికారుల సూచనలు పాటించాలి

మరికొద్ది రోజుల్లో వర్షాలు విస్తారంగా కురిసే అవకాశం ఉన్నది. సాగుకు ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులు అవగాహన కలిగి ఉండాలి. పంట పొలాల్లో ఎట్టి పరిస్థితుల్లో వరికొయ్యలు తగులపెట్టొద్దు. పొడిదుక్కుల్లో విత్తనాలు వేయవద్దు. గ్రామాల్లో ఎవరైనా విత్తనాలు విక్రయిస్తే అధికారులకు సమాచారం ఇవ్వాలి. వ్యవసాధికారుల సలహాలు, సూచనలతో రైతులు సాగుకు శ్రీకారం చుట్టాలి.

- అనిత, మండల వ్యవసాధికారి, సదాశివపేట

సదాశివపేట, జూన్ 6: పది మందికి అన్నం పెట్టే రైతన్నకు ఒకటే ఆశ పంట బాగా పండాలి. అయితే మంచి ఆలోచన కూడా ఉన్నప్పుడే అది నెరవేరుతుంది. అధికారులు, శాస్త్రవేత్తల సలహాలు, సూచనలను ఆచరించి నప్పుడే సాగులో అధిక దిగుబడులు సాధించవచ్చు. వానకాలం సీజన్ ప్రారంభంలోనే రైతులు అప్రమత్తంగా ఉండి సాగు పనులు మొదలుపెట్టాలి. ఏదో ఒక విత్తనాలు కొని దుక్కిలో వేసుకుంటే అవి మొలకలు రాక అదును దాటిపోయి ఆ యేడాది ఎవరుసమే ప్రశ్నార్థకం కావచ్చు. అందుకే.. అన్నదాత ఆగంకావొద్దు ఆలోచించి ముందుకు సాగాలి.

పత్తికి 60శాతం తేమ ఉంటేనే

పత్తి విత్తనాలు నాటుకునే సమయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి. రుతుపవనాలు ప్రవేశించిన తర్వాత విస్తారంగా వర్షాలు పడి 60-70శాతం తేమ ఉంటేనే విత్తుకోవాలి. పత్తిసాగుకు ఎర్ర, నల్లరేగడి భూములు మాత్రమే అనుకూలం. ఎర్రనేలలో 50-60శాతం, నల్ల రేగడి భూముల్లో 60-70శాతం తేమ తప్పనిసరి. ఒకటి రెండు తేలికపాటి వర్షాలకు విత్తుకోవడం సరికాదు. నల్లరేగడి భూముల్లో వర్షాధారంగా సాగు చేస్తే త్వరగా పూత, కాత వచ్చే హైబ్రిడ్ రకాల విత్తనాలను విత్తుకోవాలి.

భూసార పరీక్షలు తప్పనిసరి

భూసారాన్ని బట్టి పంటల సాగు చేపడితే అధిక దిగుబడి పొందడంతో పాటు భూమిలోని పోషకాలు చాలాకాలం పంటలకు అందే అవకాశం ఉంటుంది. దీంతో మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంది. వేసవిలో పంటలు పూర్తిగా చేతికొచ్చిన తర్వాత రైతు తన పంట పొలంలో వ్యవసాయాధికారి సూచనల మేరకు భూసార పరీక్షలు చేయించాలి. దాని ఫలితంగా తదుపరి మూడేండ్ల పాటు సాగు చేసుకోవచ్చు.

వరి కొయ్యలు కాల్చొద్దు

వరి కొయ్యలను పొలాలలో కాల్చడం ద్వారా అనేక నష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుందని శాస్త్రవేత్తలు రైతులకు సూచిస్తున్నారు. ఒక టన్ను వరిగడ్డి కాల్చితే 5.5 కిలోల నత్రజని, 2.3 కిలోల బాస్వరం, 25 కిలోల పొటాషియంతో పాటు 12 కిలోల సల్ఫర్‌తో పాటు సేంద్రియ కార్బన్ కోల్పోయే ప్రమాదం ఉందని చెబుతున్నారు. పంటల అవశేషాలను నేలలో చేరిస్తే నేలకు సేంద్రియ కర్బన్, నత్రజని అంది నేల సారవంతంగా మారుతుంది. మండే అవశేషాల నుంచి వచ్చే వేడి నేలలో ఉష్ణోగ్రతను పెంచుతుంది. దీంతో ప్రయోజన కరమైన సూక్ష్మజీవులు మరణిస్తాయి. నేల ఆరోగ్యం కాపాడాలంటే అవశేషాలను కాల్చే యడం సరికాదు.

అదును చూసి ఆపరాల సాగు

వానాకాలం సీజన్‌లో మక్క సాగు లేకపోవడం, మార్కెట్లో పప్పులకు రికార్డు స్థాయి ధరలు పలుకుతుండడంతో ఈ ఏడాది అపరాల సాగు మరింత పెరిగే అవకాశం ఉన్నది. జూన్ 15 నుంచి జూలై 15 వరకు పెసర విత్తుకోవచ్చు. ఎంజీజీ 295, 347, డబ్ల్యూజీజీ 237 తదితర రకాలు అనుకూలంగా ఉంటాయి. జూలై 15 లోపు కంది విత్తనాలు నాటుకునేందుకు అనుకూల సమయం. పెసర, కంది పంటలు పత్తి పంటలో అంతర పంటగా సాగు చేసుకోవచ్చు. జూన్ 15 నుంచి జూలై 15 వరకు మినుములు విత్తుకోవచ్చు.

గొల్లెగూడెంలో ట్రాక్టర్‌తో పొలం దున్నుతున్న రైతు

తూము షెట్టర్లు చోరీ

హత్నూర, జూన్ 6 : మండల పరిధిలోని గుండ్లమాచునూర్ శివారులోని గుల్లకుంట, కాటేవానికుంట తూముల షెట్టర్లను బుధవారం గుర్తు తెలియని దుండగులు అపహరించినట్లు స్థానికులు ఆరోపించారు. రెండేళ్ల క్రితం కుంట కట్టలపై ఉన్న తూముల వద్ద షెట్టర్లను ఏర్పాటు చేశారు. దుండగులు షెట్టర్లు తొలిగించడంతో వర్షపునీరు వృథా అయ్యే అవకాశం ఉందని, అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. షెట్టర్లను అపహరించిన దుండగులను పోలీసులు పట్టుకొని శిక్షించాలని కోరారు.

పరిస్థితి విషమించి వ్యక్తి మృతి

గుమ్మడిదల, జూన్ 6: ఆత్మహత్యాయత్నం చేసిన ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటన నల్లవల్లిలో జరిగింది. హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశం తెలిపిన వివరాలు.. నల్లవల్లికి చెందిన అండూరి రాజు స్వాతిలకు ఆరేండ్ల క్రితం వివాహం జరిగింది. ఈ నెల 5న స్వాతి మహిళా గ్రూపులో తీసుకున్న అప్పును చెల్లించాలని ఆమె భర్తను అడిగింది. దీంతో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. మనస్తాపం చెందిన రాజు బయటికి వచ్చి పురుగుల తాగి విషయాన్ని భార్యకు చెప్పాడు. వెంటనే ఆమె కుటుంబ సభ్యులకు చెప్పి దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

సబ్ స్టేషన్ పరిశీలన

జిన్నారం, జూన్ 6 : శివనగర్ శివారులోని ఎల్‌ఈడీ పార్కులో ఏర్పాటు చేసిన సబ్ స్టేషన్‌ను విద్యుత్ శాఖ రూరల్ జోన్ చీఫ్ మేనేజర్ భిక్షపతి గురువారం పరిశీలించారు. డీఈ భాస్కర్, ఏడీ శ్రీకాంత్‌తో కలిసి ఇటీవల ఎల్‌ఈడీ పారిశ్రామికవాడలో సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేశారు. ఈ సబ్‌స్టేషన్‌ను పరిశీలించేందుకు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట జిన్నారం ఏఈ రాజు నాయక్ ఉన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

రామచంద్రాపురం, జూన్ 6 : ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పానగేశ్ అన్నారు. గురువారం ఆర్సీపురం డివిజన్‌లోని శ్రీనివాస్‌నగర్‌కాలనీ 8వ బ్లాక్‌లో కార్పొరేటర్ బస్తీదర్శన్ నిర్వహించారు. కాలనీల్లో పర్యటించి స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. దీంతో స్పందించిన ఆయన అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎర్రమల్లి, నయీమ్, సతీశ్, విజయలక్ష్మి, ప్రేమ్, చంద్రకళ పాల్గొన్నారు.

కాలనీవాసుల సమస్యలు వింటున్న కార్పొరేటర్ పుష్పానగేశ్

ఆటోలకు స్టిక్కర్లు

హత్నూర, జూన్ 6 : మండల పరిధిలోని దౌల్తాబాద్‌లో పోలీసు శాఖ ఆధ్వర్యంలో గురువారం ఆటోలకు స్టిక్కర్లు అతికించారు. ఈ సందర్భంగా జిన్నారం సీఐ సుధీర్‌కుమార్ మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మైఆటో ఈస్ సేఫ్ కార్యక్రమంలో భాగంగా ఆటోలకు స్టిక్కర్లు అతికించినట్లు తెలిపారు. ప్రజలు సురక్షితమైన ప్రయాణం చేసేందుకు ఆటోలకు స్టిక్కర్లు అతికించామని, దీంతో ఏ ఆటో ఎటువైపు వెళ్తుందనే సమాచారం ఉంటుందన్నారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే సులభంగా గుర్తించేందుకు వీలు పడుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్సై సుభాశ్ పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎంపీ, ఎమ్మెల్యే

నారాయణఖేడ్, జూన్ 6: జహీరాబాద్ ఎంపీగా ఎన్నికైన సురేశ్ శెట్కార్ గురువారం హైదరాబాద్‌లో స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ్‌రెడ్డితో కలిసి సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం ఎంపీని అభినందించారని వారు తెలిపారు. అనంతరం వారు సీఎం రేవంత్‌రెడ్డిని శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. వారి వెంట డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి ఉన్నారు.

దత్తగిరిలో మంత్రి ప్రత్యేక పూజలు

మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న ఆశ్రమ పీఠాధిపతులు

ఝరాసంగం, జూన్ 6 : మండల పరిధిలోని బర్దిపూర్ గ్రామంలోని దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో గురువారం శనీశ్వర మహా జయంతి, అమావాస్య సందర్భంగా రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర సింహ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రిని ఆశ్రమ పీఠాధిపతులు అవధూత గిరి మహారాజ్, సిద్ధేశ్వర స్వామి పూర్ణకుంభంతో స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. శనీశ్వర స్వామి దర్శనంతో సమస్యలు దూరమై మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈ జయంతికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు దత్తగిరి మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. మాజీ మంత్రి గీతా రెడ్డి, గాలి అనిల్‌కుమార్, దేవేందర్ రెడ్డి, పైడి ఎల్లారెడ్డి, డీఆర్‌వో పద్మజారాణి, డీఆర్‌డీవో జ్యోతి, నిమ్జ్ ప్రత్యేక అధికారి నాగలక్ష్మి, స్థానిక ఎంపీడీవో సుధాకర్, ఏపీవో రాజ్‌కుమార్ తదితరులు శనీశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు.

విద్యార్థులను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలి

సంగారెడ్డి, జూన్ 6 : మెరుగైన విద్యకు విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చేర్పించాలని హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ అధ్యక్షుడు రాహుల్ కోరారు. గురువారం పట్టణంలోని బైపాస్ రోడ్డులోని హెల్పింగ్ హ్యాండ్స్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులతో సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యతో పాటు సన్నబియ్యంతో కూడిన నాణ్యమైన భోజనం పెడుతుందన్నారు. పిల్లలను చదివించి భవిష్యత్తులో మంచి ప్రయోజకులను తయారు చేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. సమావేశంలో యూత్ సభ్యులు చింటూ, ప్రేమ్, రాము, భాను, శ్రీరామ్, అఖిల్ పాల్గొన్నారు.

అదృశ్యమై.. వాగులో శవమై

మునిపల్లి, జూన్ 6 : కంకోల్ పోక్సెన్ యూనివర్సిటీలో గార్డెన్‌గా పనిచేస్తున్న సంగమేశ్వర్ ఈ నెల 2న అదృశ్యమై గురువారం సదాశివపేట మండలంలోని గంగాకత్వా వాగులో శవమై కనిపించడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కొండాపూర్ మండల పరిధిలోని సైదాపూర్‌కు చెందిన సంగమేశ్వర్ భార్యతో కలిసి హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. ఈ నెల 2న విధులకు హాజరయ్యారు. ఆ తర్వాత అదృశ్యం కావడం, గురువారం మృతదేహం లభించడంతో పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సంగమేశ్వర్ అదృశ్యంపై యాజమాన్యాన్ని సంప్రదించేందుకు ప్రయత్నిస్తే విలేకరులను లోనికి అనుమతించకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నది.

కంకర క్రషర్‌పై అధికారుల విచారణ

హత్నూర, జూన్ 6 : మండల కేంద్రం శివారులోని సర్వే నంబర్ 116లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న కంకర క్రషర్‌పై మైనింగ్ అధికారులు గురువారం విచారణ చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా గణపతి కంకర క్రషర్ నిర్వహిస్తుండడంతో సమీప గ్రామాల రైతులు తీవ్రంగా నష్టపోతున్నామని, ఇండ్లకు పగుళ్లు ఏర్పడుతున్నాయని జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. ఐదు ఎకరాల్లో క్రషర్ నిర్వహణ కోసం అనుమతి తీసుకొని 20 ఎకరాల వరకు విస్తరించి బండరాళ్ల తవ్వాకాలు చేపడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో మైనింగ్ ఏడీ రఘుబాబు, హత్నూర తహసీల్దార్ ఫర్హీన్‌షేక్ విచారణ చేపట్టి నివేదికను ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామస్తులు నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న కంకర క్రషర్ అనుమతులు రద్దు చేయాలని కోరుతూ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు వీర స్వామిగౌడ్, ఆకులకిష్టయ్య, ఉపసర్పంచ్ సత్యవతీపెంటేశ్, గ్రామస్తులు రాములు, నరేందర్, పెంటయ్య, శంకర్, వెంకటేశం గౌడ్, శ్రీనివాస్, బాలకృష్ణ, భూమయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బీడీఎల్‌లో వైద్య శిబిరం

పటాన్‌చెరు, జూన్ 6: బీడీఎల్ భానూర్ పరిశ్రమలో నగరంలోని యశోద సూపర్ స్పెషలిటీ దవాఖాన ఆధ్వర్యంలో ఫ్రీ కార్డియో చెకప్ నిర్వహించారు. గురువారం మండల పరిధిలోని భానూర్ పరిశ్రమ టౌన్‌షిప్‌లో బీడీఎల్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ ఎల్.కిషన్, బీడీఈయూటీయూసీ-ఐఎన్‌టీయూ సీ గుర్తింపు యూనియల్ అధ్యక్షుడు ఎండీ. అహ్మదుల్లా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ప్రతిఒక్కరూ వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. యశోద దవాఖాన జీఎం రమేశ్, బీడీఎల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రేమ జంట ఆత్మహత్య

న్యాల్‌కల్, జూన్ 6 : మండల పరిధిలోని రాఘవపూర్ శివారులోని మంజీరా నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడిన ప్రేమజంట మృతదేహాలు గురువారం లభ్యమయ్యాయని హద్నూర్ ఎస్సై రామనాయుడు తెలిపారు. కాకిజనవాడకు చెందిన బేగరి సదానందం (26) నారాయణఖేడ్ మండలం చాప్టాకేకు చెందిన సమీప బంధువుల మైనర్ అమ్మాయిని (16) ప్రేమించాడు. వీరి పెండ్లికి అమ్మాయి కుటుంబీకులు అంగీకరించకపోవడంతో ఈ నెల 4న వీరు ఇంట్లో నుంచి వెళ్లిపోయారు. వీరి ఆచూకీ కోసం ఇరువురి కుటుంబీకులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బుధవారం రాఘవపూర్ మంజీర నది బ్రిడ్జిపై బైక్, చెప్పులు, సెల్‌ఫోన్ వదిలిపెట్టి నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ విషయమై కుటుంబ సభ్యుల ద్వారా పోలీసులకు సమాచారం రావడంతో వారు గాలింపు చర్యలు చేపట్టగా మృతదేహాలు లభ్యమయ్యాయని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

కంది: ఇంద్రకరణ్‌లో బడిబాట నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

హత్నూర : దౌల్తాబాద్‌లో బడిబాటలో భాగంగా నిర్వహిస్తున్న ర్యాలీ

సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్య

ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, బడీడు పిల్లలందరికీ మెరుగైన విద్యను అందించే లక్ష్యంతో సర్కార్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది. కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయా మండలాల పరిధిలోని గ్రామాల్లో పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు ర్యాలీలు నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి పిల్లలను బడిలో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలను వివరించారు. - నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, జూన్ 6

గుమ్మడిదల: మాట్లాడుతున్న కాంప్లెక్స్ హెచ్‌ఎం రామచంద్రారెడ్డి

కోహీర్ : దిగ్వాల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

అందోల్, జూన్ 6 : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని జోగిపేట కోర్టు జూనియర్ సివిల్ జడ్జి, మండల్ సర్వీసెస్ కమిటీ చైర్‌పర్సన్ శాలిని తెలిపారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడడం ద్వారా వాయు కాలుష్యం నియంత్రించవచ్చన్నారు. దీంతో స్వచ్ఛమైన గాలిని పీల్చుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటామన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు సంశీర్‌బేగ్, సారావెంకటేశం, వెంకటక్రిష్ణ, మల్లేశం, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి జీపీలో 6వేల మొక్కలు నాటాలి

కల్హేర్, జూన్ 6 : మండల పరిధిలోని ప్రతి పంచాయతీలో ఆరు వేల మొక్కలను నాటాలని ఎన్ఆర్ఈజీఎస్, గ్రామ కార్యదర్శులకు ఎంపీవో శ్రీనివాస్ సూచించారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఉపాధి సిబ్బంది, గ్రామ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 12వరకు ప్రతి గ్రామంలో మిషన్ భగీరథ నీటి సరఫరాపై ఇంటింటి సర్వే చేపట్టనున్నట్లు తెలిపారు. గతంలో నాటిన మొక్కలు ఎండిపోతే తిరిగి మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధి ఈసీ వేణు, ఏపీవో శ్యామ్ ఉన్నారు.

అందోల్: జోగిపేట కోర్టు ఆవరణలో మొక్క నాటుతున్న జూనియర్ సివిల్ జడ్జి శాలిని

చాప్టా(కె)లో మొక్కల పంపిణీ

నారాయణఖేడ్, జూన్ 6 : ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మండలంలోని చాప్టా(కె)లో యునైటెడ్ వే ముంబాయి, ప్రిన్స్ పైప్స్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు మొక్కలు పంపిణీ చేశారు. పర్యావరణ సమతుల్యత, వాతావరణ అనుకూలతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. మొక్కల పెంపకం, చెట్లను పరిరక్షించడం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. పంపిణీ చేసిన మొక్కలను నాటి సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు శివరాజ్ నాయక్, ముజమ్మిల్, సాయికుమార్, ప్రియాంక పాల్గొన్నారు.

చెరువులో ఎలాంటి నిర్మాణాలు చేపట్టొద్దు

చింతల్‌ఘాట్ చెరువు హద్దులను నిర్ణయిస్తున్న నీటిపారుదల శాఖ ఈఈ విజయ్‌కుమార్

కోహీర్, జూన్ 6 : చింతల్‌ఘాట్ గుండం చెరువులో ఎలాంటి నిర్మాణాలను చేపట్టరాదని నీటిపారుదల శాఖ ఈఈ విజయ్‌కుమార్ ఆదేశించారు. గురువారం గ్రామ శివారులోని గుండం చెరువును కబ్జా చేస్తున్నారని గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో నీటి పారుదల శాఖ, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. సర్వే నంబర్ 114లోని 22.23ఎకరాలు పట్టా భూమి అయినప్పటికీ చింతల్‌ఘాట్ గుండం చెరువు నీటి పరివాహక ప్రాంతం పరిధిలోకి వస్తుందని వెల్లడించారు. ఎఫ్‌టీఎల్ వరకు చెరువు హద్దులను నిర్ణయించారు. ఎల్‌టీఎఫ్ హద్దుల చివరి వరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్ట రాదన్నారు. వందల ఏండ్ల నుంచి ఉన్న చెరువులో ఇప్పుడు వచ్చి కడీలు పాతడం, ఇనుప కంచెను ఏర్పాటు చేయడం ఏమిటని గ్రామస్తులు ప్రశ్నించారు. తాము పూర్తి నివేదికను తయారు చేసి ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో నీటిపారుదల శాఖ డీఈఈ వెంకట్‌రామిరెడ్డి, ఏఈ రవీందర్, సర్వేయర్ బాల్‌రాజ్, ఎంపీటీసీ మల్లన్నపాటిల్, సుధీర్‌కుమార్ ఉన్నారు.

ప్లాట్ వివాదంలో రౌడీషీటర్లు

- యజమాని హత్యకు సుపారీ
- నిందితులను అరెస్టు చేసిన పోలీసులు

పటాన్‌చెరు, జూన్ 6 : ప్లాట్ వివాదంలో తలదూర్చిన రౌడీ షీటర్లు ఏకంగా తల్లి, కుమారుడిని చంపేందుకు ప్రయత్నించగా పటాన్‌చెరు పోలీసులు అరెస్టు చేశారు. గురువారం పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సై సంజీవ రావు, డీఎస్సై రవీందర్‌రెడ్డి, సీఐ ప్రవీణ్‌రెడ్డిలు విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. జిన్నారం మండలం మాదారం హామ్లెట్ గ్రామం మంత్రికుంట గ్రామస్తురాలైన ఎరుకలి పోచమ్మకు పటాన్‌చెరు మండలం ఇంద్రేశం గ్రామంలో ఇంద్రప్రస్తా కాలనీలో 200 గజాల ప్లాట్ ఉంది. ఈ ప్లాట్‌లో పంచాయతీ అనుమతితో నిర్మాణ పనులు చేపట్టింది. ఆ ప్లాట్‌ను కబ్జా చేయాలనే దురుద్దేశంతో నర్సాపూర్‌కు చెందిన తిమ్మారెడ్డిగారి విభూషన్‌రెడ్డి, రాళ్లకత్వ గ్రామానికి చెందిన రొయ్యపల్లి గోపాల్‌లు ఆ ప్లాట్ లిటిగేషన్‌లో ఉందని గుర్తించి ప్లాట్‌పై అభ్యంతరం తెలుపుతున్న నాగధర లక్ష్మణ్ అనే వ్యక్తివద్ద కొంత సొమ్ము ఇచ్చి కొనుగోలు చేసి జాయింట్ రిజి